సద్దలోనిపల్లిఆ లయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

కృష్ణస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండ్ల

మల్దకల్, ఏప్రిల్ 21: మండలంలోని సద్దలోనిపల్లిలో వెలిసిన స్వయంభూ కృష్ణస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రామకృష్ణ, అ ర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పూజలు చేశారు. అర్చకుడు స్వామివారి శేషవస్త్రంతో ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ రామన్‌గౌడ్, జెడ్పీటీసీ రాజశేఖర్, సింగిల్ విండో వైస్‌చైర్మన్ విష్ణు, బీఆర్ఎస్ నాయకులు అజయ్, హనుమంతునాయుడు, రామయ్యశెట్టి, వెంకట్రామిరెడ్డి, సంతోష్, రాజు పాల్గొన్నారు.

వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

కేటీదొడ్డి మండలంలోని వెంకటాపురంలో వెలిసిన లక్ష్మీ వేంకటేశ్వరస్వామిని గద్వాల ఎమ్మెల్యే దర్శించుకున్నారు.

కోట మైసమ్మకు మాజీ ఎంపీ రావుల పూజలు

పూజలు చేస్తున్న మాజీ ఎంపీ రావుల

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 21: మండలంలోని పర్వతాపూర్‌లో నిర్మించిన కోట మైసమ్మ ఆలయంలో ఆదివారం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయనకు గ్రామస్తులు స్వాగతం పలికారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి సంప్రదాయంగా వస్తున్న పండుగలను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి ఆయన విరాళాన్ని అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిర్మలాసుదర్శన్, బాలస్వామి, బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, లోకయ్య, మల్లేశ్‌గౌడ్, గోవర్ధన్, అమరేందర్, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కుఓ ట్లడిగే హక్కు లేదు

- బీజేపీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్

పెద్దమందడిలో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్

పెద్దమందడి, ఏప్రిల్ 21: అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి వాటిని నేరవేర్చని కాంగ్రెస్‌కు ఓట్లడిగే నైతిక హక్కు లేదని బీజేపీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పెద్దమందడి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను తీసుకొచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లడిగే నైతిక హక్కులేదన్నారు. రాష్ట్ర ప్రజలను అబద్ధపు హామీలతో నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నెత్తిన శరగోపం పెట్టిందన్నారు. పాలనను వదిలి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను సంతలో పశువుల్లా కొంటున్నారన్నారు. తనను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపిస్తే నాగర్‌కర్నూల్ అభివృద్ధికి కృషి చేస్తానని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, ఏప్రిల్ 21: నాగర్‌కర్నూల్ ఎంపీ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనవెంట పార్టీ నాయకులు పురుషోత్తంరెడ్డి, నారాయణ, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, సీతారాములు, తిరుపతిరెడ్డి, నారాయణ యాదవ్, అరవింద్‌రెడ్డి ఉన్నారు.

జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామిఆ లయాలనుఆ దివారం నాగర్‌కర్నూలు జిల్లా జడ్జి రాజేశ్‌బాబు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.
– అలంపూరు, నమస్తేతెలంగాణ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850
NT-340525

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఈ-కేవైసీకి మరో అవకాశం

- ఇప్పటివరకు 75 శాతం నమోదు
- నిర్లక్ష్యం చేయొద్దంటున్న అధికారులు

వనపర్తి, ఏప్రిల్ 21: ఆహార భద్రతా కార్డుల ఈ-కేవైసీ నమోదుకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. గతంలో ఫిబ్రవరి 29 నాటికి గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వ సూచనల మేరకు రేషన్ దుకాణాల్లో ఈ కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నది. మొత్తం లబ్ధిదారుల్లో 75శాతం మాత్రమే ఇప్పటి వరకు నమోదు చేసుకున్నారు. మిగిలిన వారి కోసం మరో ఆవకాశం ఉండకపోవచ్చునని, త్వరగా పూర్తి చేసుకోవాలని సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు సూచిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,57100 రేషన్ కార్డులుండగా 5,16307 మంది రేషన్ కార్డులలోని సభ్యులున్నారు. ఇంకా వివిధ కారణాలతో 1,80516 మంది ఈ కేవైసీ చేయించుకోలేదని అధికారుల సమాచారం ప్రకారం తెలుస్తున్నది.

సంక్షేమం పొందాలంటే రేషన్‌లో పేరుండాలి..

సంక్షేమ పథకాలను అర్హులకే అందించడానికి ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డులకు ఈ కేవైసీ తప్పనిసరి చేసింది. దీనికోసం శాఖాపరంగా అవగాహన కార్యక్రమాలు సైతం చేపట్టింది. అందుబాటులో ఉన్న రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ కేవైసీ చేసుకోవాలని పౌరసరఫరాల అధికారులు సూచిస్తున్నారు. పలు దఫాలుగా అవకాశం ఇచ్చినా.. ఇంకా మిగిలిపోయిన కారణంగా ఎక్కువ మందికి నష్టం కలిగే అవకాశం ఉందన్న ఆలోచనతో ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో నమోదు చేసుకోవడానికి మరో అవకాశం కల్పించింది.

ఈ కేవైసీలో సమస్యలు..

వేలి ముద్రలు పడక, సాంకేతిక సమస్యలతో కొంత మేర జాప్యం జరుగుతున్నది. దీనికితోడు చిన్నారుల ఆధార్ నవీకరణ కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తున్నాయి. పలువురు వృద్ధుల వేలిముద్రలు పడకపోవడం, మీసేవా, ఆధార్ కేంద్రాలకు వెళ్లి నవీకరణ పూర్తి చేసుకున్నా, ఈకేవైసీ ప్రక్రియలో వేలిముద్రలు రావడం లేదు. వలస వెళ్లిన వారి కోసం అక్కడ ఉండే రేషన్ షాపుల్లో ఈకేవైసీ చేసుకునే వెసులుబాటు ఉన్నా కొందరు డీలర్లు తమ పరిధిలోని వారికే చేస్తున్నారనే ఆరోపణాలున్నాయి. ఈ కేవైసీ ఆవశ్యకత విషయమై రేషన్‌డీలర్లు, లబ్ధిదారులకు అధికారులు పలు సూచనలు చేస్తూనే ఉన్నారు. అవకాశం ఉంది కదా అని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకుంటే ప్రయోజనం చేకూరుతుంది.

రేషన్ దుకాణాల్లో ఈ కేవైసీ చేసుకుంటున్న ప్రజలు (ఫైల్)

కారు, బైక్ ఢీ : యువకుడి మృతి

- బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొత్తకోట, ఏప్రిల్ 21: కారు, బైక్ ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని పాలెం సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకున్నది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని కనిమెట్టకు చెందిన బోయ భాస్కర్(23) బైక్‌పై వస్తుండగా.. పాలెం సమీపంలోని సబ్‌స్టేషన్ వద్ద హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో భాస్కర్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. యువకుడు బీఫార్మసీ చదువుతున్నాడు. యువకుడి మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి యువకుడి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వారివెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, గుంత మల్లేశ్, పరమేశ్ తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

ఆత్మకూరు/అమరచింత, ఏప్రిల్ 21: ఆత్మకూరులో సోమవారం బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు రవికుమార్ యాదవ్, అమరచింత మండలాధ్యక్షుడు రమేశ్, పట్టణాధ్యక్షుడు నర్సింహులుగౌడ్ తెలిపారు. స్థానిక సాయి తిరుమల కళ్యాణ మండపంలో ఆత్మకూరు, అమరచింత మండలాల బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మా జీ ఎమ్మెల్యేలు చిట్టెం రాంమోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు పే ర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరుకావాలని కోరారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి

వనపర్తి, ఏప్రిల్ 21: జిల్లాలోని వరి కొనుగోలు కేంద్రాల్లో ఆకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారి స్వర్ణసింగ్ ఆదివారం ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో పాటు, రైతులు సైతం అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

మజ్జిగ వితరణ

కొత్తకోట, ఏప్రిల్ 21: పట్టణంలోని కోదండరామస్వామి కల్యాణం సందర్భంగా అనురాగదేవి సమేత దత్తాత్రేయ స్వామి ఆలయం నిర్వాహకులు ఉచిత మజ్జిగను వితరణ చేశారు. అలాగే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంకూర్‌లో త్రైత సిద్ధాంత ప్రచారం

త్రైత సిద్ధాంతంపై ప్రచారం చేస్తున్న భక్తులు

వనపర్తి,ఏప్రిల్ 21: మండలంలోని అంకూర్‌లో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవాసమితి, హిందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. త్రిమత ఏకైక గురువు తె లుగు బుక్‌ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్మాతిక త్రైత సి ద్ధాంత గ్రంథాలను ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కేటీదొడ్డి, ఏప్రిల్ 21: అనుమతులు లేకుండా గద్వాల నుంచి రాయిచూర్‌కు తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గద్వాల పట్టణానికి చెందిన ఎరుకలి రాజేశ్, భాను బొలేరోలో గద్వాల నుంచి రాయిచూర్‌కు అక్రమంగా 10 క్వింటాళ్ల రేషన్‌బియ్యం తరలిస్తుండగా తమకు వచ్చిన సమాచారం మేరకు మల్లాపురం తండాలో గస్తీ నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రేపు కమ్యూనిటీ అవేర్‌నెస్ కార్యక్రమం

వడ్డేపల్లి, ఏప్రిల్ 21 : ఎస్సీ ఆదేశాల మేరకు మండలంలోని రామాపురంలో ఈ నెల 23వ తేది సాయంత్రం కమ్యూనిటీ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహిస్తారని ఎస్సై సంతోశ్ ప్రకటనలో పేర్కొన్నారు. కావునా గ్రామస్తులు పాల్గొని అనేక విషయాలను, చట్టం నిబంధనలను తెలుసుకోవచ్చని ఆయన అన్నారు.

పనిచేయని వాటర్ ప్లాంట్

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో రోగులు, బంధువులు

గద్వాలటౌన్, ఏప్రిల్ 21: జిల్లా కేంద్రంలోని జనరల్ దవాఖానలో రోగుల దాహార్తి తీ ర్చేందుకు ఎమ్మెల్యే బండ్ల కృ ష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వాటర్ ప్లాంట్‌ను ఏ ర్పాటు చేశారు. అంతేకాక ప్రత్యేక బోరు వేయించి పైప్ లైన్ ద్వారా నీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నారు. కొంత కాలంగా వాటర్ ప్లాంట్ మూ తపడింది. వాటర్ ప్లాంట్‌కు నీటిసరఫరా చేయడంలేదు. దీంతోప్లాంట్ పూర్తిగా దెబ్బతింది. ప్రతినిత్యం దవాఖానకు వచ్చే వందలాది మంది రోగులు వారి బంధువులు నీటికోసం నానా అవస్థలు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో రోగులు వారి సహాయకులు మరింత ఇబ్బందులకు గురువుతున్నారు. అధికారులు మాత్రం తమ కేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు దవాఖానను పర్యవేక్షించినా ఫలితం మాత్రం శూన్యం. కొత్తప్లాంట్‌ను ఏర్పా టు చేయలేని స్థితిలో ఉన్న అ ధికారులకు ఉన్న ప్లాంట్‌ను మరమ్మతులు చేపట్టి నీటిని అందించాలన్న ధ్యాస లేకపోవడం శోచనీయం. వైద్యానికి డబ్బులేక ఇబ్బందులు పడుతున్న రోగులకు తాగునీటిని కొనేందుకు డబ్బులను వె చ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిం ది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాంట్‌ను పునరుద్ధరించి రోగులకు నీటిని అం దించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వృథాగా ఉన్న వాటర్ ప్లాంట్

మంచినీటి సరఫరా పునరుద్ధరణ

వనపర్తి, ఏప్రిల్ 21: జిల్లాలోని వరి కొనుగోలు కేంద్రాల్లో ఆకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారి స్వర్ణసింగ్ ఆదివారం ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో పాటు, రైతులు సైతం అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

నత్తనడకన వంతెన నిర్మాణం

- వానకాలం వచ్చేలోగా పనులు పూర్తి చేయాలి

అయిజ, ఏప్రిల్ 21 : అయిజ నుంచి చిన్నతాండ్రపాడు గ్రామానికి వెళ్లే రహదారిలోని పోలోని వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులు నత్తనడక సాగుతున్నాయి. గతేడాది పనులకు శ్రీకారం చుట్టినా నెమ్మదిగా జరుగుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు రూ.40 లక్షల వ్యయంతో గతేడాది పంచాయతీరాజ్ శాఖ టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించింది. కాంట్రాక్టర్ పనులు సకాలంలో పూర్తి చేయకపోవడం, వచ్చే వానాకాలంలో వాగుకు వరద వస్తే రాకపోకలకు అంతరాయం ఏర్పడి దాదాపు 8గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నతాండ్రపాడు, కేశవరం, వేణిసోంపురం, చిన్నధన్వాడ, పెద్దధన్వాడ, నసనూరు, నౌరోజీ క్యాంపు తదితర గ్రామాలకు ఇదే వంతెన మీదుగా ప్రయాణించాల్సి ఉందని వాపోతున్నారు. వచ్చే వానాకాలంలోగా వంతెనపనులు పూర్తి చేసి రాకపోకలలు సాగించేందుకు అవకాశం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు.

నత్తనడకగా సాగుతున్నపో లోని వాగు వంతెన పనులు

చీరల దుకాణంలో చోరీ

గద్వాల అర్బన్, ఏప్రిల్ 21: చీరల దుకాణంలో చోరీ జరిగిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకున్నది. జిల్లా కేంద్రంలోని కిష్టారెడ్డి బంగ్లా సమీపంలో ఉన్న విఘ్నేశ్వర శారీ సెంటర్‌లో శనివారం రాత్రి చీరలను కొనుగోలు చేసేందుకు దొంగల ముఠా వెళ్లింది. నిర్వాహకులు ఇతర కస్టమర్లకు చీరలను చూయిస్తుండగా ఓ మహిళ 8 చీరలను చోరీ చేసి కార్‌లో ఉడాయించిన ఘటన సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. గ్రహించిన దుకాణం నిర్వాహకుడు వారిని వెంబడించడంతో దొంగలు 4 చీరలను పడేసి మిగతా 3 చీరలను తీసుకొని పారిపోయారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన చీరల విలువ రూ.30వేలు ఉంటుందని గద్వాల టౌన్ -2 ఎస్సై రాము పేర్కొన్నారు.

వ్యక్తిపై హత్యాయత్నం

పెబ్బేరు, ఏప్రిల్ 21: పట్టణంలో ఆదివారం ఓ వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి కథనం ప్రకారం.. స్థానికుడైన గుండ్రాతి నర్సింహగౌడ్ రోజు మాదిరిగానే తెల్లవారుజామున తన పశువుల దొడ్డి వద్దకు వెళ్తుండగా.. కాపుకాచిన ఆరుగురు వ్యక్తులు దాడికి దిగారు. కర్రలతో కొట్టగా తీవ్రంగా గాయపడ్డ నర్సింహగౌడ్‌ను పక్కనే ఉన్న ఇంట్లోకి ప్రాణాలు దక్కించుకున్నాడు. నెంబర్ ప్లేట్ లేని కారులో నలుగురు, బైకుపై ఇద్దరు కాపు కాచి తనను హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో పెబ్బేరుకు చెందిన ఎల్లన్నగౌడ్, గోపాల్‌గౌడ్, నర్సింహగౌడ్ కుట్ర పన్ని తనపై దాడి చేయించినట్లు ఆరోపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చిన్నంబావి, ఏప్రిల్ 21: మండలంలోని గడ్డబస్వాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న జగదీశ్వరాలయానికి కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కల్యాణ్‌కుమార్ రూ.50వేల విరాళాన్ని ఆదివారం నిర్వాహకులకు అందజేశారు. గ్రామ ప్రజల కోరిక మేరకు తనవంతు సహాయంగా ఆలయ నిర్మాణానికి విరాళం ఇవ్వడం సంతోషంగా ఉందని, మున్ముందు అనేక సేవా కార్యక్రమాల్లో కేఎంఆర్ ట్రస్ట్ ముందుంటుందని చైర్మన్ కల్యాణ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, మాజీ సర్పంచ్ సత్యారాణి, జగదీశ్, రాజేశ్, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

ఆంజనేయస్వామి మాలధారణ

గోపాల్‌పేట, ఏప్రిల్ 21: ఏదుల మండల కేంద్రంలోని ఎర్రగట్టు వీరాంజనేయస్వామి ఆలయంలో శ్రీహనుమాన్ పీఠాధిపతి జయరామ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఆంజనేయస్వామి మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. 25మంది స్వాములకు మాలధారణ చేయించి, ఆంజనేయస్వామి మాలధారణ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మొగిలిమశన్న, అర్చకుడు లక్ష్మీకాంతాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

మట్టికుండలకు మస్తుగిరాకీ

- పేదలఫ్రిజ్‌లో నీరుతాగితే అనారోగ్య సమస్యలు దూరం

అయిజ, ఏప్రిల్ 21 : పట్టణంలో మట్టి కుండలకు గిరాకీ మస్తుగా ఉంది. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు మట్టికుండలల్లోని తాగేందుకు మొగ్గుచూపుతున్నారు. పట్టణంలో అపోలోఫార్మసీ, పెద్దవాగు, ఎస్బీఐ తదితర ప్రదేశాల్లో మట్టికుండల కొనుగోళ్లకు చక్కటి స్పందన ఉంది. వేసవికాలంలో ఫ్రిజ్‌లోని చల్లటి నీరు తాగేందుకు అందరూ ఆసక్తి చూపుతారు. కానీ ఫ్రిజ్‌కు బదులు మట్టికుండలో నీరు తాగితే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీటిలో నీరు సహజంగా రుచిగా ఉంటాయి. దీంతో ఆరోగ్య సమస్యలు కూడా గ్యాస్, అసిడిటీ, శ్వాసకోశ సమస్యలు రావు. జీర్ణక్రియ కూడా మెరుగవుతుందని వైద్యులు చెబుతున్నారు. కాగా డీహైడ్రేషన్ నుంచి ఉపశమనం పొందవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు. జిడు, మొటిమల నుంచి చర్మాన్ని కాపాడుకోవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రజలు కూడా మట్టికుండలను ఇష్టపడుతున్నారు.

అయిజ పట్టణంలోవిక్రయానికిసిద్ధంగా ఉన్న మట్టి కుండలు